






జులైలో సామూహిక గృహప్రవేశాలు : మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గూడు లేని పేదలందరికీ పక్కా ఇళ్లు అందించాలని, జులైలో సామూహిక గృహప్రవేశాలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. మంగళవారం మహిళా విశ్వ విద్యాలయ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గృహ నిర్మాణ ప్రగతిపై మంత్రి జోగి రమేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్, ఎండి లక్ష్మీ షా తిరుపతి, చిత్తూరు జిల్లాల పురోగతిపై సమీక్షించారు. కలెక్టర్లు కె.వెంకటరమణారెడ్డి, సగిలి షన్మోహన్, జడ్‌పి ఛైర్మన్, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు, మేయర్ శిరీష, అముద పాల్గొన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ అన్ని పథకాలు ఒక ఎత్తయితే, గృహ నిర్మాణం మరో ఎత్తని అన్నారు. పక్కా ఇళ్ల నిర్మాణం కోసం 24 లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇచ్చి దాదాపు 22 లక్షల ఇళ్లు కట్టిస్తున్నారని తెలిపారు. అవన్నీ జగనన్న కాలనీల్లా కాకుండా ఊర్లులా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలు ప్రజల ముంగిటకు అందుతున్నందునే గడప గడపకూ వెళ్లగలుగుతున్నామన్నారు. జులై నెలలో 5 లక్షల ఇళు సామూహిక గృహ ప్రవేశాలు చేపడతామన్నారు. ప్రతి



శనివారం హౌసింగ్ డేగా తప్పనిసరిగా తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాలను సందర్శించి మోటివేట్‌చేయాలన్నారు. తిరుపతి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సామూహిక గహ ప్రవేశాల లక్ష్యం రాష్ట్రంలో 5,10,570 ఇళ్ళ నిర్మాణం కాగా తిరుపతి లక్ష్యం 23,663 గా నిర్దేశించారని వాటిలో ఇప్పటికే 15,512 పూర్తి స్థాయిలో ఇళ్ళ నిర్మాణం జరిగిందని జూలై నాటికి జిల్లా లక్ష్యం చేరుకుంటామని అన్నారు. ఇటుకలు, కంకర కు సంబంధించి యజమానులతో సమావేశం నిర్వహించి రేట్లను నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. వారి ఇబ్బందులను కూడా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని, లబ్ధిదారులకు 35 వేలు రుణ సదుపాయం అందించే కార్యక్రమం పొదుపు సంఘాలు, బ్యాంకుల ద్వారా మేప్మా, డిఆర్డిఏ వారీ ద్వారా చర్యలు చేపట్టామని తెలిపారు. చిత్తూరు కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ నాటికి 29,670 పూర్తి చేశామని అన్నారు. మిగిలినవి సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. పూర్తి చేసిన ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ సకాలంలో ఇవ్వడానికి చర్యలు చేపడుతున్నామని, కుప్పం లో రెస్కో వలన కొంత వెనకబడుతున్నామని అన్నారు. ఎంయల్సి భరత్, జెడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యే చిత్తూరు శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, రాంకుమార్ మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడు పూరి గుడిసెలో ఉండరాదని వారికి పక్కా ఇల్లు అందించే దిశలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని చేపట్టారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. పలు విషయాలు మంత్రి దష్టికి తీసుకెళ్లారు.సమీక్ష అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రులు ప్రజాప్రతినిధులు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఓ వైపు 'వడ'గాలి..మరోవైపు 'సుడి'గాలి

వింత వాతావ'రణం'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

జిల్లాలో వింత వాతావరణం నెలకొంది... పొద్దంతా ఎండలు మండిపోతుంటే, మధ్యాహ్నం నుంచి వానలు దంచేస్తున్నాయి.. పది రోజులుగా ఇదే పరిస్థితి.. వానొచ్చిందంటే చాలు బీభత్సమైన గాలి.. ఉరుములు, పిడుగులతో అతలాకుతలమై జనం అల్లాడిపోతున్నారు.. పెద్దపెద్ద మానులు (చెట్లు) పడిపోతున్నాయి.. కరెంట్ స్తంభాలు నేలకొరుగుతున్నాయి.. రేకులు, ఫ్లెక్సీలు ఎగిరిపోయి ఎవరి నెత్తిన పడతాయోనన్న భయానక వాతావరణం నెలకొంటోంది.. దీనికితోడు కరెంట్ కోతలు. గ్రామాల్లో అయితే గంటలకొద్దీ కరెంట్ లేక ఉక్కపోతతో పెద్దపెద్ద చెట్ల కింద సేద తీరే పరిస్థితి.

పగలంతా 43 డిగ్రీల నుంచి 47 డిగ్రీల ఉష్ణోగ్రతతో వడగాలులు వీస్తున్నాయి.. సాయంత్రం అయ్యేసరికి బీభత్సంగా గాలీవాన. ప్రతిరోజూ ఇదే పరిస్థితి. పగలంతా వడగాలులతో అల్లాడిపోయిన

పగలంతా మండుటెండ.. సాయంత్రానికి వర్షం

జనం సాయంత్రం కురిసే వానకు సేదతీరాలో, భయపడాలో తెలియనంతగా గాలీవాన బీభత్సం సృష్టిస్తోంది. విపత్తుల నిర్వహణ సంస్థ ఎప్పటికప్పుడు వడగాలులు వీచే మండలాలు, పిడుగులు పడే ప్రాంతాలను హెచ్చరిస్తూనే ఉంది. దేశంలో నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ చెబుతోంది. ఈ ప్రకారం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నాలుగు నెలల పాటు సాధారణ వర్షపాతం నమోదుకానుంది. మరోవైపు నైరుతి రుతుపవనాలు జూన్ 4న కేరళను తాకుతాయని ఐఎండి అంచనా వేస్తోంది.

శ్రీసిటీలో ఎపి పరిశ్రమల శాఖా మంత్రి

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీలో నూతనంగా ఏర్పాటైన ఆర్‌ఎస్‌బి ట్రాన్స్‌మిషన్, అడెలా ఎలక్ట్రికల్స్ పరిశ్రమలను మంత్రి ప్రారంభించారు. దీంతోపాటు ఎన్‌జిసి, టిల్ హెల్త్‌కేర్ (విస్తరణ), మాగ్నమ్, ఎవర్‌షైన్ మౌల్డర్స్, బాంబే కోటెడ్ స్పెషల్ స్టీల్స్, బివికె గ్రూప్ అనే ఆరు నూతన కంపెనీల స్థాపకు మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ కంపెనీల మొత్తం పెట్టుబడి విలువ రూ.500 కోట్లు కాగా, 1500 మందికి ఉపాధి లభించనుంది. అనంతరం భారత పరిశ్రమల సమాఖ్య రౌండ్‌టేబుల్ సమావేశంలో మంత్రి అమర్‌నాథ్ పాల్గొన్నారు. పరస్పర చర్చల ద్వారా పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య మంచి అవగాహన పెంపొందించడం ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యమని సిఐఐ తిరుపతి రీజియన్ ఛైర్‌పర్సన్ ప్రియమంజరి టోడి వివరించారు. శ్రీసిటీ పారిశ్రామిక హబ్ పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, దీనికి కృషి చేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని అభినందించారు. పరిశ్రమలు అనేక ప్రయోజనాలను పొందేందుకు సిఐఐలో సభ్యత్వం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కె.నారాయణ స్వామి, సత్యవేడు ఎమ్మెల్యే కె.ఆదిమూలం, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కె.సంజీవయ్య, ఏపిఐఐసి వైస్ ఛైర్మన్ అండ్ ఎండీ, పరిశ్రమల కమిషనర్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారు లంకా శ్రీధర్ పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా పరిశోధన గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం శ్రీసిటీ చుట్టు పక్కల గ్రామాల్లో, ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులలో, వారి జీవన విధానం లో తీసుకు వచ్చిన మార్పులను తెలుసుకునే నిమిత్తం చేపట్టిన

రెండు పరిశ్రమలు ప్రారంభం
ఆరింటికి అవగాహనా ఒప్పందాలు



అధ్యయన నివేదికను రాష్ట్ర ఐటి పరిశ్రమలు వాణిజ్య శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్ ఆవిష్కరించారు. ఈ పరిశోధన చేపట్టిన ఆచార్య నీలిమ, డా. నీరజ, డా. శ్రీరజనీ లను అధికారులు ప్రశంసించారు. మౌలిక సదుపాయాల కల్పనలో, మహిళా సాధికారతలో, పర్యావరణ పరిరక్షణలో విద్యా ఉద్యోగ కల్పనలో శ్రీసిటీ ఎనలేని కషి చేసినట్లుగా ఈ సర్వే ద్వారా వెల్లడైందని పరిశోధకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ నారాయణ స్వామి, కమిషనర్ ప్రవీణ్ కుమార్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజనీ, శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, రామ చంద్రారెడ్డి, ప్రభు అధికారులు పాల్గొన్నారు.

కేరళలోని 'త్రిసూర్'లో టిటిడి బృందం

తిరుపతి సిటీ : కేరళ రాష్ట్రం త్రిసూర్‌లోని వైద్యరత్న ఆయుర్వేద సంస్థలను టిటిడి అధికారులు మంగళవారం పరిశీలించారు. టిటిడి జేఈవో సదాభార్గవి, సిఎఒ శేషశైలేంద్ర, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్ మంగళవారం సందర్శించారు. ఆయుర్వేద వైద్యాన్ని కార్పొరేట్ తరహాలో నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పరిశోధన కేంద్రం, ఆస్పత్రి, ఫార్మసీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్యరత్నం సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ నీలకంఠన్‌ను కలిసి ఆస్పత్రి నిర్వహణ, వైద్యసేవలు, పరిశోధనలు, మార్కెటింగ్ విధానాల గురించి చర్చించారు. టిటిడితో కలిసి పనిచేయాలని అధికారులు ఆహ్వానించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

2-4 తేదీల్లో శ్రీవారి జ్యేష్ఠాభిషేకం

తిరుపతి సిటీ : తిరుమల శ్రీవారి ఆలయంలో జూన్ 2-4 తేదీల్లో మూడు రోజుల పాటు జ్యేష్ఠాభిషేకం జరగనుంది. అభిషేకాలు, పంచామృత స్నపనతిరుమంజనాల కారణంగా శ్రీదేవి, భూదేవి, శ్రీమలయప్పస్వామి వారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానసాగమోక్తంగా నిర్వహించే ఉత్సవమే జ్యేష్ఠాభిషేకం. దీనిని అభిధేయక అభిషేకం అని కూడా అంటారు. జ్యేష్ఠాభిషేకం కారణంగా శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

2న 1500 ఉద్యోగాలకు జాబ్‌మేళా

తిరుపతి టౌన్ : పుత్తూరు మండలం నారాయణవనం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూన్ 2న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిఆర్‌డిఎ పీడీ తులసితో కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. 15 బహుళ జాతి కంపెనీలలో దాదాపు 1500 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. కనీస వేతనం నెలకు 10-40వేల మధ్య ఉంటుందన్నారు. వివరాల కోసం 6300954441, 8374421195, 8121984014 నెంబర్లను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి యన్. గుణశేఖర్ తెలిపారు.

ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు : ఎఎస్‌పి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డుల్లో వాహనాల ప్రమాదాల నివారణకు టిటిడి పూనుకుంది. తిరుమలకు సంబంధించి రెండు ఘాట్ రోడ్డులోనూ డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లేకపోవడం వల్లే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తిరుమల అడిషనల్ ఎస్పీ ముని రామయ్య స్పష్టం చేశారు. ఘాట్ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఏఎస్పీ ముని రామయ్య ప్రభుత్వ ఆర్టీవో, విజిలెన్స్, ట్రాఫిక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఘాట్ రోడ్డుల్లో భక్తులు వాహనాలు నిలిపి ఫొటోస్, సెల్ఫీలు తీసుకోవడం వల్ల ప్రమాదాలకు ఒక కారణమన్నారు..వాహనాలకు ఫిట్నెస్ లేకుండా ఘాట్ రోడ్డులో ప్రయాణించకుండా చర్యలు



తీసుకుంటామన్నారు. ఘాట్ రోడ్డులో వాహనాలు నడిపే డ్రైవర్లుకు లైసెన్స్ లేకపోతే కఠిన చర్యలు తప్పవని, దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు విశ్రాంతి తీసుకొని ఘాట్ రోడ్డులో ప్రయాణించాలనీ సూచించారు..అలిపిరి వద్ద ప్రత్యేక బందం వాహనాల ఫిట్నెస్ ను పరిశీలిస్తుందని తర్వాతే ఘాట్ రోడ్డులోకి అనుమతి ఉంటుందని తెలిపారు.

కార్మిక సమస్యలపై వీరోచిత పోరాటాలు



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై వీరోచిత పోరాటాలు చేయనున్నట్లు వక్తలు ఉద్ఘాటించారు. జిల్లావ్యాప్తంగా సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం వేడుకగా జరిగింది. సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

వేడుకగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవాలు

సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ మాట్లాడుతూ 1970, మే 30న సిఐటియు ఆవిర్భవించిందన్నారు. తిరుపతి జిల్లాలో సిఐటియు రాజీలేని పోరాటాలు చేస్తూ కార్మికుల పక్షపాతిగా ఉందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులందరికీ ఇఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని, కనీస వేతనం రోజుకు 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెఎస్ఎన్ ప్రసాద్‌రావు, సుబ్రమణ్యం, పి.మునిరాజా, పి.బుజ్జి, బాదుల్లా, వివిఎస్ మణ్యం, పద్మ, ఉమ, గీత పాల్గొన్నారు. సూళ్లూరుపేటలోనూ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికులు జరుపుకున్నారు.

ప్రధాన నగరాల్లో ఎలక్ట్రిక్ బస్‌బ్రాండ్ న్యూగో సేవలు

తిరుపతి సిటీ : గ్రీన్‌సెల్ మొబిలిటీకి చెందిన ప్రముఖ ప్రీమియం ఎలక్ట్రిక్ బస్ బ్రాండ్ న్యూగో ఐదు ప్రధాన నగరాల్లో తన సేవలను విస్తరించింది. దక్షిణ భారతదేశంలో తొలుత విజయవంతంగా హైదరాబాద్ - విజయవాడ, బెంగుళూరు - తిరుపతి రూట్లలో తమ కార్యకలాపాలను ప్రారంభించింది. ప్రస్తుతం చెన్నయ్ -పాండిచ్చేరి, చెన్నయ్ - బెంగుళూరు, చెన్నయ్ - తిరుపతి రూట్లలో ప్రారంభించింది. 2022లో ప్రారంభించిన న్యూగో సౌకర్యవంతమైన బుకింగ్ అనుభవాన్ని, అత్యుత్తమ ప్రయాణ అనుభవాన్ని, సురక్షితమైన



ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభవాలను అందిస్తుందని పేర్కొంది. తాజాగా శానిటైజ్ చేసిన టిష్యూలు, వాటర్ బాటిళ్లుతో పాటు న్యూగోతో శబ్దం లేని రైడ్‌ను ఆస్వాదించవచ్చని గ్రీన్‌సెల్ మొబిలిటీ సిఇఒ దేవేంద్ర చావ్లా తెలిపారు.

మత్స్య, ఆక్వా రైతులను ఆదుకుంటాం : ఆర్డీవో

ప్రజాశక్తి -గూడూరు

మత్స్య, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి అర్హులను గుర్తించి ఆదుకుంటామని ఆర్డీవో కిరణ్‌కుమార్ తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంపి గురుమూర్తి సూచన మేరకు ఆర్డీవో కిరణ్‌కుమార్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మత్స్యకారులు, ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చించారు. రొయ్యలు, చేపల పెంపకందారులను గుర్తించి వారికి పట్టాలిస్తామన్నారు. మత్స్య, రెవెన్యూ, ఇతర శాఖ అధికారులు పరిశీలిస్తారన్నారు. త్వరలోనే వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.





పాటూరు మునిరత్నంకు ఘన నివాళి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'ప్రజాశక్తి' తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి పాటూరు శ్రీనివాసులు తండ్రి పాటూరు మునిరత్నం భౌతికకాయానికి సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి మధు మంగళవారం నివాళులర్పించారు. స్వగ్రామమైన చంద్రగిరి మండలం మల్లయ్యపల్లిలో అంత్యక్రియలు జరిగాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, టిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు ఎం.నాగార్జున, ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ సిఎస్ ప్రసాద్, బ్యూరో వలిగళం గోపి, సిబ్బంది నాగరాజు, దాము, సురేష్, మునిమోహన్, గుర్రప్ప, సురేంద్ర, తేజ, శ్రీనివాసులురెడ్డి, హరి, రమేష్ పాల్గొన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పక్వానికి వస్తే మామిడికి మంచి ధర

జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.దశరథరామిరెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

మామిడికాయలు పక్వానికి వచ్చిన తరువాత కోస్తే మంచి ధర పలుకుతుందని తిరుపతి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.దశరథరామిరెడ్డి చెప్పారు. మంగళవారం పుత్తూరు మార్కెట్‌యార్డును సందర్శించి యజమానులతో, మామిడి రైతులతో మామడి ధరల గురించి చర్చించారు. నారాయణవనం మండలంలోని జ్యూస్ ఫ్యాక్టరీలను సందర్శించారు. మామిడి లోడ్లను, కాయల నాణ్యతను పరిశీలించారు. ప్రస్తుత మామిడికాయలు పద్వానికి ర్కాముందే రైతులు కోసి మార్కెట్లకు, ఫ్యాక్టరీలకు వేయడం వల్ల తీపి శాతం, నాణ్యత తగ్గుతుందన్నారు. పక్వానికి వచ్చేవరకూ రైతులు వేచి ఉండి మామిడి పండ్లు కోసి లాభాలు గడించాలని సూచించారు. ప్రస్తుతం విజయవాడ, కృష్ణగిరి, న్యూజివీడు ప్రాంతాల నుంచి కాయలు పంట తుది దశలో ఉన్నాయని, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడికాయలు జూన్‌లో వచ్చే ఆస్కారం ఉన్నందున రెండో వారం పూర్తి పక్వానికి వచ్చాకే కాయలను కోయాలని సూచించారు. రైతులు ఒకేసారి కోత కోయకుండా, దశలవారీగా, ప్రాంతాలవారీగా కోస్తే మంచి ధర పలికే అవకాశం ఉందన్నారు. పుత్తూరు ఉద్యానశాఖ అధికారి వెంకట సౌజన్య పాల్గొన్నారు.



జంతు వధ... జనం వ్యధ...!



ఇళ్ల వద్దనే మాంసం వేలాడదీసి...

మురికివాడల్లో ఇళ్లమధ్యనే మాంసం 'కోత'లు
వీధులన్నీ మేకలు, పొటేళ్లు కాల్చిన వాసన
కార్పొరేషన్ అధికారులకు నిత్యం ముడుపులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

అసలే మురికివాడలు... అపరిశుభ్రానికి నెలవుగా ఉంటాయి.. ఇటువంటి ప్రాంతాల్లో రోడ్డుపైనే కర్రలు అడ్డంగా పెట్టి ఇష్టారాజ్యంగా మేకలు, పొటేళ్లు వేలాడదీసి వందల సంఖ్యలో వధించబడుతుంటాయి.. ఆదివారం, మంగళవారం వచ్చిందంటే చాలు ఆ ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్లల్లోనే ఉంటూ తలుపులు వేసుకునే పరిస్థితి.. పొటేళ్లు, మేకలను స్టవ్‌పైనే కాల్చడంతో కంపుతో జనాలు ముక్కులు మూసుకోవాల్సిందే.. ఇక గంగమ్మ జాతర వచ్చిందంటే చాలు రెండు నెలల పాటు ఆ 'సందు'ల్లో సందే ఉండదు.. మధ్యాహ్నం వరకు జంతువులను కోస్తూనే ఉంటారు..కాలుస్తూనే ఉంటారు.. గోతాలకు గోతాలు 'వేస్టేజి'పై ఈగలతో సందే ఉండదు.. కార్పొరేషన్ అధికారులకు తెలిసినా వారికి అందే ముడుపులతో నోరే మెదపరన్న విమర్శలున్నాయి.. 'స్వచ్ఛభారత్' ఏమో గాని స్వచ్ఛందంగా దగ్గరుండి కార్పొరేషన్ అధికారులే దగ్గరుండి మరీ కోయించుకుని వెళుతుంటారు.. ఇదంతా బహిరంగ 'రహస్యం'.

నగరంలో మాంసం విక్రయాలు నడిరోడ్డులోనే సాగుతున్నాయి. పలుమార్లు వాలంటీర్లకు, కార్పొరేషన్ ఆరోగ్యాధికారులకు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఇరుకైన రోడ్లలో అమ్మకాలు చేయడం వల్ల అంటురోగాలు విజృంభిస్తున్నాయి. సుందరయ్యనగర్, రైల్వేకాలనీ, సప్తగిరి కాలనీల్లో ప్రతి ఆదివారంతో పాటు మంగళవారం, బుధవారం, శుక్రవారం పండుగల రోజు మేకలు, పొటేళ్లు సందడి చేస్తుంటాయి. పొటేళ్లు, మేకలు అమ్ముకోడానికి వ్యాపారులు లైసెన్స్ కలిగి ఉన్నారు. రోడ్లపైన, ఇళ్ల వద్ద జంతువులను కోసి అమ్మకాలు చేయరాదు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగు ప్రాంతాల్లో జంతువులను కోసి అక్కడే అమ్మకాలు చేసుకోడానికి కార్పొరేషన్ వెసులుబాటు కల్పించింది. అయితే నిబంధనలను తుంగలో తొక్కి వ్యాపారులు ఇరుకైన రోడ్లనే జంతు వధశాలలుగా మార్చేశారు. జంతు వధశాలల్లో చేయాల్సి పనులన్నీ రోడ్లపైనే చేయడం వల్ల జనం మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారుల పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులతో కుమ్మక్కయ్యి నెలనెల ముడుపులే కాకుండా, వారం వారం మటన్ ముక్కలు సైతం అందుతుండడంతో యథేచ్ఛగా వదిలేశారన్న విమర్శలు లేకపోలేదు.

చర్యలు తీసుకుంటాం : డాక్టర్ హరికృష్ణ, కార్పొరేషన్ హెల్త్ అధికారి

మురికివాడల్లో ఇరుకైన రోడ్లపైనే మాంసం విక్రయాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకుంటాం. పొటేళ్లు, మేకలు మాంసం విక్రయాలు చేపట్టేవారు మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన జంతు వధశాలలోనే చేసుకోవాలి. లేకుంటే అలాంటి వారిపై చర్యలు చేపడతాం.



సమానవేతన హామీని అమలు చేయాలి

తిరుపతి సిటి : రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగులకు మించి పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లుగా అధికార ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. అమరావతి జేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా తిరుపతిలో మంగళవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.పద్మజ, శ్రీకాంత్, రామాంజులు, శ్రీనివాస్, ఆంద్రాళ్లు పాల్గొన్నారు.

రోలర్ స్కీ ఓవరాల్ ఛాంపియన్ విజేతగా ఆంధ్రా జట్టు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా తిరుపతిలోని విశ్వం విద్యా సంస్థల వేదికగా ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు ఘనంగా 2వ జాతీయ రోలర్ స్కీ, స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఓవరాల్ ఛాంపియన్షిప్ విజేతలుగా ఆంధ్ర ప్రదేశ్ జట్టు నిలిచింది. ద్వితీయ, తతీయ స్థానాలను వరుసగా కర్ణాటక, హర్యానా రాష్ట్రాలు కైవసం చేసుకొన్నాయి. ఈ పోటీలు వివిధ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులతో ఎంతో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఏ.పీ.ఎస్.పీ. డీ.సి.ఎల్. సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కష్ణా రెడ్డి, స్కై అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, కోశాధికారి రేణుక, ఉపాధ్యక్షుడు రజాక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కై అసోసియేషన్ ఛైర్మన్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి, రాష్ట్ర రోలర్ స్కై కార్యదర్శి రసూల్ ఖాన్, తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ అథ్లెట్ ఆంజనేయులు నాయుడు పాల్గొన్నారు. విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేంద్రరెడ్డి తెలిపారు.

ఫ్లెక్సీలతో వైసీపీ దిగజారుడు రాజకీయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి / వెంకటగిరి

జనసేనాని పవన్ కళ్యాణ్‌ను కించపరిచే విధంగా వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికార అహంతో వైసీపీ నాయకులు జనసేన కార్యకర్తలను ఎంత రెచ్చగొట్టాలని చూస్తే అంతగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతారన్నారు. పవన్ కళ్యాణ్ అందించిన స్ఫూర్తితో క్రమశిక్షణతో మెలిగే జన సైనికులు, వీర మహిళలు, వైసీపీ కుతంత్రపు ఫ్లెక్సీల ఎత్తుగడను ధీటుగా తిప్పికొడతామని స్పష్టం చేశారు. ఫ్లెక్సీలతో దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు.

వెంకటగిరిలో జనసేన జిల్లా అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర్లు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో వాదోపవాదాలు జరిగాయి. అధికార పార్టీ బ్యానర్లను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాముండి రాధమ్మ పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎంఎల్ఎ

గూడూరు టౌన్ : గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎంఎల్ఎ వరప్రసాదరావు, ఎంఎల్‌సి మేరిగ మురళి అన్నారు. మండల పరిధిలోని విందూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. వెలగపల్లి వరప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రజలకు పాలనపరంగా మరింత చేరువయ్యేలా దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థకు జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఏ సమస్య వచ్చినా సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా సచివాలయంలోనే అన్ని సేవలు అందేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి యామిని, ఎంపిపి గురవయ్య, వైసిపి నాయకులు మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, యద్దల నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

బాల మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేత సూరి టీం

ప్రజాశక్తి -రేణిగుంట

వడ్డిమిట్ట మైదానంలో జరుగుతున్న బాల మెమోరియల్ హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో వేణుగోపాలపురం చెందిన సూరి లెవన్స్ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి విజయం సాధించి ట్రోఫీనీ కైవసం చేసుకుంది. రేణిగుంట పట్టణంలోని ఒడ్డిమిట్ట క్రికెట్ మైదానంలో గత వారం రోజులుగా జరుగుతున్న బాల మెమోరియల్ హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటను వడ్డిమిట్ట యూత్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని భారీ ఎత్తున క్రికెట్ టీంలు టోర్నమెంటులో పాల్గొన్నాయి. టోర్నమెంట్ ఫైనల్ లో వేణుగోపాలపురం సూరి టీమ్ టివిఆర్ ఫిషెస్ గ్రూప్స్ తలపడ్డాయి. హెూరా హెూరీగా సాగిన ఫైనల్ పోరులో టివిఆర్ ఫిషెస్ గ్రూప్స్ పై వేణుగోపాలపురం సూరి ఎలెవెన్స్ ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. బాల మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత వేణుగోపాలపురం సూరి టీముకు మొదటి ప్రైజ్ ను టి రమణ 20వేల రూపాయలు నగదును అందజేశారు. రెండవ ప్రైజ్ టివిఆర్ ఫిషెస్ గ్రూప్స్ టీంకు తపస్య స్కూల్ కరస్పాండెంట్ విక్రమ్ 12,116 అందజేశారు. మూడవ ప్రైజ్ టివిఆర్ బ్రదర్స్ టీం 6,116 నగదు బహుమతినీ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు వడ్డిమిట్ట యూత్ సురేష్, కిషోర్, శ్రీకాంత్, ప్రేమ్, మహేష్, సాయి రామయ్య, హరి, గిరి, వంశీ, శీను తదితరులు పాల్గొన్నారు.

బీసీల రక్షణ చట్టంపై హర్షం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తాము అధికారంలోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని మహానాడు వేదికగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల తిరుపతి పార్లమెంటు బిసి శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి నగర పరిధిలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసి దాసు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శాలివాహనులందరం ఉమ్మడిగా కార్యచరణగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, బాలగణేష్, వై.శ్రీనివాసులు, స్వామి, మునివెంకటప్రసాద్, కుమార్, మిధున్ కుమార్, విజయశంకర్ పాల్గొన్నారు.

రగ్బీ క్రీడాకారులకు ఎమ్మెల్యే సహకారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన స్టేట్ లెవెల్ 8వ సీనియర్ ఇంటర్ డిస్టిక్ రగ్బీ ఛాంపియన్షిప్ 2023-24 పోటీల్లో సత్తా చాటిన శ్రీకాళహస్తి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ క్రీడాకారులను మంగళవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అభినందించారు. వారికి తనవంతు సాయంగా జెర్సీలను స్పాన్సర్ చేశారు. రగ్బి ఆటలో దేశ ప్రాతినిధ్యం తక్కువగానే ఉన్నా శ్రీకాళహస్తి నుంచి పురుషులు, మహిళా విభాగంలో క్రీడాకారులు తయారు కావడం అభినదనీయమని ఎమ్మెల్యే అన్నారు. క్రీడాకారులకు తనవంతు సాయం అందించడంలో ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు, జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు కందారపు మురళి, పుల్లయ్య, గోపి గౌడ్, సుధాకర్ రెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





బిఎన్ కండ్రిగలో...



గూడూరులో...

జగనన్నది 'సంక్షేమ' ప్రభుత్వం

వేడుకగా వైసిపి నాలుగేళ్ల పాలన

ప్రజాశక్తి - యంత్రాంగం

జగనన్న సంక్షేమ పాలన మున్ముందుకు వెళుతుందని శ్రీకాళహస్తి ఎంఎల్‌ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. వైసిపి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా జగనన్న పాలన ఉండబోతుందని భరోసా ఇచ్చారు. బిఎన్‌కండ్రిగలో మండల వైఎస్‌ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరణి విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్‌చేశారు. దేవుని దీవెనలు, ప్రజల ఆశిస్సులతో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారన్నారు. నాటినుంచి నేటివరకూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. ఎంపిపి మేకల సుబ్బులక్ష్మి, ఎఎంసి ఛైర్మన్ ఉగ్గుమూడి సంధ్య భారీ కేక్ కట్‌చేసి బస్టాండ్ దగ్గర నుంచి 200 మందితో వైఎస్‌ఆర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వందమంది పేద స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు జొన్నల గోపాల్‌రెడ్డి, ఉగ్గుమూడి గురునాధం మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చెప్పినవి, చెప్పనివీ వందశాతం అమలు చేశారన్నారు. జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాల వారు అన్ని విధాలా అభివృద్ధి చెందారన్నారు. గూడూరులోని బనిగిసాహెబ్‌పేట ప్రాంతంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి ఎంఎల్‌ఎ వరప్రసాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రైతులకు ఉచిత విద్యుత్, విద్య, వైద్యం అందించిన ఘన రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని, ఆయన బాటలో తనయుడు జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. వైసిపి పాలనలో ప్రజల్లో ఎంతో చైతన్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయ్‌కుమార్, అజీజ్‌ఖాన్, తాళ్లూరు శ్రీనివాసులు, అల్తాఫ్, నరసయ్య, మురళి పాల్గొన్నారు. తిరుపతి గాంధీరోడ్డులోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు, డాక్టర్ వైఎస్‌ఆర్ ప్రజాప్రస్థానం సేవా ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ పిసి రాయులు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్ల 'సంక్షేమ బోర్డు'ను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలని, నిధులను పక్కదారి పట్టించిన ప్రభుత్వాలపై చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అల్లయ్య, ఎన్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం 8వ మహాసభ మంగళవారం గూడూరు పట్టణంలోని షాదీమందిర్‌లో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు, బిల్డింగ్ యజమానులు సెస్సుల రూపంలో, కూలీల శ్రమతో పోగేసుకున్న 1200 కోట్ల రూపాయల నిధులను గతప్రభుత్వం దాదాపు 450 కోట్ల రూపాయలను దారి మళ్లించిందన్నారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి ఇది అన్యాయం, ఇది అక్రమం, ఇది దోపిడీ రాజ్యం అని ప్రగల్భాలు పలికి, జగనన్న గోరుముద్ద, జగనన్న పెన్షన్లు, జగనన్న తోడు, జగనన్న అమ్మఒడి, జగనన్న ఆసరా అంటూ 750 కోట్ల రూపాయలు ఖర్చుచేశారన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను అందులో ఉన్న కార్మికులకు మాత్రమే వర్తింపజేయాలని, ఇప్పటివరకూ ఖర్చు పెట్టిన నిధులను సంక్షేమ బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందని గుర్తు చేశారు. కార్మికులకు ఇవ్వాల్సిన ఆర్థిక సాయాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌చేశారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు పెళ్లికానుక, గర్భిణీలకు, సహజ మరణాలకు, మట్టి ఖర్చులకు ఇచ్చే నిధులు ఇవ్వకుండా ఆపేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆపేసిన నిధులను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో భవిష్యత్‌లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా ఎన్‌డి రఫీ, కార్యదర్శిగా సేలం శేఖరాచారి ఎన్నికయ్యారు.పుట్టా శంకరయ్య, జోగి శివకుమార్, బి.వెంకట రమణయ్య, గోపీనాథ్, భవన నిర్మాణ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పర్వతాల శివయ్య, కోశాధికారి షేక్ మస్తాన్ (బాషా), బండి కిష్టయ్య, ఏ.బాబు, బొడ్డు లక్ష్మయ్య, అల్లూరు పార్థసారథి, ముని ఆచారి, షేక్ జనత్ హుస్సేన్ పాల్గొన్నారు.



గూడూరులో భవన నిర్మాణ కార్మికుల మహాసభ

ప్రభుత్వ అక్రమ బదిలీలు రద్దు చేయాలి : యుటిఎఫ్

పుత్తూరు టౌన్ : ప్రభుత్వం అక్రమ బదిలీలు రద్దు చేయకపోతే ఉద్యమాలు తీవ్రంగా చేయాల్సి ఉంటుందని యుటిఎఫ్ తిరుపతి జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది ఉపాధ్యాయులు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న బదిలీలకు ప్రస్తుతం ప్రభుత్వం పచ్చ జెండా ఊపుతూనే ఒకవైపు దొడ్డి దారిన అక్రమంగా జీవోలు ఇచ్చి తమ అనుచరులకు ఎక్కడ కావాలంటే అక్కడ అక్రమంగా బదిలీలు చేయడం చాలా దారుణమని విమర్శించారు. ఇప్పటికే పిఆర్సి అన్యాయం, డి ఎ, లు ఇవ్వకపోవడం, జీతాలు సక్రమంగా ఇవ్వడంలేదని ప్రభుత్వం పై అసంతృప్తి ఉందని, ఇప్పుడు బదిలీల వ్యవస్థను అపహాస్యం చేస్తూ ఉపాధ్యాయులు , ఉపాధ్యాయ సంఘాల మధ్య చిచ్చరేపుతూ అక్రమంగా చేస్తున్న ఈ బదిలీలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలని దీక్ష

పుత్తూరు టౌన్ : ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ రద్దు చేయాలని, ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని పుత్తూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.రవికుమార్, కార్యదర్శి రవిచంద్రరాజు ఆధ్వర్యంలో పుత్తూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలేనిరాహారదీక్ష మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఒకటో తేదీనే జీతం ఇచ్చేలా చట్టం చేయాలన్నారు. నాయకులు శాంతి దుర్గ, లక్ష్మీపతి, సుబ్బారాయుడు, రాజేష్, పూర్ణ, భాస్కర్‌రాజు పాల్గొన్నారు.



ఎస్వీయూలో వైస్ ప్రిన్సిపాల్స్ నియామకం : విసి

ప్రజాశక్తి - క్యాంపస్

ఎస్వీయూ లోని సైన్స్ , ఆర్ట్స్ కళాశాలలకు వైస్ ప్రిన్సిపాల్స్ నియామక పత్రాలను విసి ఆచార్య కె. రాజారెడ్డి మంగళవారం ఆచార్య వి.పద్మావతి, ఆచార్య బి.శ్యామ్ మోహన్ డేవిడ్ రాజులకు అందజేశారు.

సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా నియామక పత్రాలు ఆందుకున్న ఆచార్య పద్మావతి ఎస్వీయూ రసాయన శాస్త్ర విభాగంలో 1992 నుండి అధ్యాకులుగా పని చేస్తున్నారు. రసాయన శాస్త్రశాఖాధ్యక్షులుగా పనిచేశారు. వీరి పర్యవేక్షణలో 35 మంది పరిశోధన చేయగా, 262 పరిశోధన పత్రాలు అచ్చయ్యాయి. 11ప్రాజెక్టులు పూర్తిచేశారు. 7 అవార్డులు అందుకున్నారు.

ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య శ్యామ్ మోహన్ డేవిడ్ రాజు ఎస్వీయూ వయోజన విద్యావిభాగంలో 2007 నుండి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. గతంలో బాలుర వసతిగహం వార్డెన్ గా ఎంతో పరిపాలన అనుభవం, వయోజన విభాగం శాఖాధ్యక్షులుగా పనిచేసారు. 25 పరిశోధన వ్యాసాలు, 3 పుస్తకాలు అచ్చయ్యాయి. వీరి పర్యవేక్షణలో 3 పిహెచ్ డి., 6ఎంఫిల్ డిగ్రీలు వచ్చాయి. 7 ప్రాజెక్టులు పూర్తి చేశారు. గ్రామాల్లో పలు వయోజన విద్యావ్యాప్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరిని ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ అభినందించారు.

టీడీపీ మేనిఫెస్టోపై తెలుగు మహిళల హర్షం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి / యర్రావారిపాలెం

చంద్రబాబు ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టోపై శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగు మహిళలు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి నీరజనాలు పలికారు. మహాశక్తి పథకం పేరుతో మహిళలకు వరాల జల్లు కురిపించిన చంద్రన్న థ్యాంక్యూ అంటూ నినాదాలు చేశారు. మహిళల కోసం 'మహాశక్తి' పేరుతో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకూ ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం ఏంతో గొప్ప విషయమని తిరుపతి పార్లమెంట్ తెలుగుమహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15 వేలు అందిస్తారన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికీ ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టు లేని సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. యువతకు మేలుజరిగేవిధంగా, రైతుల కష్టాలు తీరే విధంగా, బీసీలను ఆదుకుని, అండగా నిలిచి, అభ్యున్నతి వైపు అడుగులు వేయించే చంద్రన్నను అందరం కలిసి గెలుపించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సుమతి, కష్ణవేణి, అనిత, శ్రీలక్ష్మి, మల్లీశ్వరి, చంద్రకళ, సునీమా సుజాత తదితరులు నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందడమే లక్ష్యం

మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా అభివద్ధి చెందడమే ధ్యేయంగా రాజమండ్రిలో జరిగిన మహానాడులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మహిళల అభివద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళలు పక్షపాతిగా నిలిచారని మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు కొమ్మక లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ఫోటోకి పాలాభిషేకం చేసి జేజేలు పలికారు.టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించేలా 18 నుండి 59 సంవత్సరాల మహిళలకు తన ఖాతాలో నెలకు 1500, తల్లికి వందనం పేరుతో 15000, దీపం పథకం కింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం వంటి ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు 2024లో జరిగే ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశ పెట్టడం జరుగుతుందని అన్నారు. ఒకటవ తరగతి నుంచి బీటెక్ వరకు ఉచిత విద్యను అందించడం, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని కల్పించి ప్రతి ఇంటికి ఉచిత తాగునీటిని ఏర్పాటు చేయడం బడుగు బలహీన వర్గాల అభివద్ధికి పథకాలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీటీసీ ఈశ్వరమ్మ అన్నారు.



పెచ్చుమీరుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆగడాలు

పదేళ్లుగా వెంకటగిరి మున్సిపాలిటీలో తిష్ట

ప్రజాశక్తి - వెంకటగిరి

వెంకటగిరి మున్సిపాలిటీలో ఎన్నో ఏళ్ల నుండి విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామారావు ఏకపక్ష ధోరణితో వ్యవహరించడంతో కార్మికులు అవస్థలు పడుతున్నారు. రోజు రోజుకూ అతని ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని, అతనిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు కమీషనర్ వెంకటరామయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గత 10సంవత్సరాలుగా ఇదే మున్సిపాలిటిలో విధులు నిర్వహిస్తున్నారు. రాజకీయ పలుకుబడి, ధన బలంతో ఉన్నతాధికారులను లోబరుచుకొని ఈప్రాంతంలో పనిచేస్తున్నారని ఆరోపించారు. ఒక సామాజిక వర్గానికి అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ కార్మికుల్లో సఖ్యత లేని వాతావరణాన్ని ఇన్స్‌పెక్టర్ నిత్యం సృష్టిస్తున్నారు. కార్మికులు తన నిర్ణయాన్ని వ్యతిరేకించినప్పుడు తన ఛాంబరులో పిలిపించి కులం పేరుతో దూషిస్తున్నారని పలువురు కార్మికులు 'ప్రజాశక్తి' దృష్టికి తీసుకొచ్చారు. గత నాలుగు నెలల నుండి రాత్రి సమయంలో పనిచేస్తున్న ఒక డ్రైవర్‌ను హఠాత్తుగా నిలిపి వేసి వేరొకరికి ఆబాధ్యతలను అప్పగించడంతో కార్మికుల మధ్య విభేదాలను సృష్టించినట్లు డ్రైవర్ మణి వాపోయారు. కరోనా సమయంలో రోజు కూలీగా పనిచేసిన వారిని అప్కాస్‌లో ఎక్కించకుండా తనకు ముడుపులు ముట్టచెప్పిన వారికే పెద్దపీఠ వేశారు. తనకు అనుకూలంగా లేని కార్మికులను డ్యూటీ మారుస్తూ నిత్యం వేధింపులకు పాల్పడుతున్నారని పలువురు ఇప్పటికే ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశారు. ప్రతి రోజూ కార్మికులు డ్యూటీలకు వస్తున్నా ఉద్దేశపూర్వకంగా వారికి ఆబ్సెంట్ వేసి జీతాలు తగ్గేటట్లు చేస్తున్నారు. ఇకనైన రామారావును వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని కార్మికులు కోరుతున్నారు.

దళితుని ఇంట్లో బజాజ్ ఫైనాన్స్ ఆగడాలు



బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని వైసి కాలనీకి చెందిన దళిత కుటుంబీకుడు గంధం సుబ్రమణ్యం బజాజ్ ఫైనాన్స్ ఆగడాలతో భయ భ్రాంతులకు గురయ్యాడు. దీంతో ఆ కుటుంబం వీధిన పడింది. బాధితుని వివరాల మేరకు... గంధం సుబ్రమణ్యం భార్య ఉత్తర పేరుతో ఫైనాన్స్‌లో ఎల్‌జి కంపెనీకి చెందిన ఫ్రిజ్‌ను 23వేలకు కొనుగోలు చేశాడు. మొదటి విడతగా రెండువేల రూపాయలు చెల్లించి ఫ్రిజ్ తెచ్చుకున్నారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో రెండు నెలలుగా ఫైనాన్స్ చెల్లించలేదు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బజాజ్ ఫైనాన్స్ వారు వచ్చి ఇంటి తాళం పగలగొట్టి వారి దగ్గర తీసుకున్న ఫ్రిజ్, సొంతంగా కొనుక్కున్న బిపిఎల్ టివి, బీరువా పగలగొట్టి అందులోని 53వేల రూపాయలు, ఒక జత కమ్మలు, రెండు ఉంగరాలు తీసుకెళ్లినట్లు సుబ్రమణ్యం వాపోయాడు. బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ మంజునాథరెడ్డికి తెలిపారు. దోపిడీకి గురైన ఇంటిని పరిశీలించి అక్కడికక్కడే బజాజ్ ఫైనాన్స్ వారికి ఫోన్‌చేయగా ఎవరూ ఫోన్ తీయలేదు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై మెరుపు దాడి

ప్రజాశక్తి -గూడూరు

చిల్లకూరు మండలంలోని కల్వకుంట గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో వెంకటేశ్వర్లు, భాస్కర్, చంద్రబాబు, సురేష్ అనే ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి నాలుగు వేల ఎనిమిది వందల రూపాయలు నగదు సీజ్ చేశారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ కిరణ్ సింగ్, పి రమేష్ బాబు, టీజీ ఆనందబాబు, బి రవి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు మే 1న సెబ్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ముద్దాయిలను మంగళవారం సెబ్ పోలీస్ స్టేషన్ వలయాధికారి సి. నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు. తిరుపతి నగరంలో గంజాయి క్రయవిక్రయాలు వినియోగాన్ని అదుపు చేయడానికి సెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణతో వ్యవహరిస్తున్నామని నాగరాజు రెడ్డి తెలిపారు. తిరుపతి నగరానికి చెందిన నాని కుమార్ అలియాస్ నాని, మడక సాయి కుమార్ అలియాస్ సాయి, తేజ, సాయి కుమార్ అలియాస్ చింటు లపై ప్రత్యేక నిఘా ఉంచి అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుండి కేజీ 50 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ అరెస్టులో ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కె. సుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుల్ మనోహర్, సుధాకర్ రాజు, కానిస్టేబుల్ చిరంజీవి పాల్గొన్నారన్నారు.

అనుమతి లేకుండా ప్రకటన అతికించిన హోటల్ సీజ్

తిరుపతి టౌన్ : తిరుపతి కార్పొరేషన్ అనుమతి లేకుండా లీలామహల్ సర్కిల్‌నుంచి మంగళం వైపు ఉన్న శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ స్తంభాలపై ప్రకటనలు అతికించిన చెన్నయ్స్ అమ్రిత ఇంటర్నేషనల్ హోటల్‌ను సీజ్ చేసినట్లు మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. సదరు సంస్థకు 50వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు